అగాధంలో నుండి ఆశగా చూస్తున్నా...ఆకాశంలో ఉన్న నా ఆశయం వైపు...!!!

సాధిస్తానా? అన్న సంశయంతో కాదు...సాధించాలి అనే సంకల్పంతో...!!!

రచన:

చెదలు పట్టిన ఖదిరము లాంటి నన్ను కోటి రాగాలు పలికే వీణను చేసింది.

కరకు రాతి గుండెను కరిగించి, పిలిచి పలకరించే పిల్లనగ్రోవిలో ఊపిరిగా పోసింది.

కలల హోరులో కారిన కన్నీటి ధారలను పెన్నులోని ఇంకుతో అక్షరాలుగా పారించింది.

పరిగెత్తలేక అలసిపోయిన ప్రాణాన్ని పసిపిల్లను చేసి ఆడించింది.

పాడడం ఆపేసిన మూగ గొంతుకకి మూలికా వైద్యం చేసింది.

నేను అనే పదాన్ని మర్చిపోయిన నాకు నన్ను మళ్ళీ పరిచయం చేసింది.

కొన ఊపిరితో కొట్టుకుంటున్న నా ప్రాణానికి తిరిగి ప్రాణం పోసింది.

ఇంత చేసిన రచనకు తిరిగి ఏమివ్వగలను...రచించడం తప్ప.....

కదిలే మనిషినైతే ఇక్కడున్నాను కానీ కదిలించే మనసు మాత్రం నీ దగ్గరే ఆగిపోయింది.

పరిగెత్తే పాల కడలి తన పరువం...నిలబెట్టే నిత్య నూతనం తన రూపం.

దరిజేరే దాగుడు మూత తన స్నేహం...వరమిచ్చే వరద భీభత్సం తన కోపం.

చెలి వలపు కోసం తన వద్ద నిలుచున్నా...ఆ తలపు వద్దని నను వదిలి వెలుతున్నా...!!!